# వ్యవసాయ శాఖ ప్రెస్ నోట్

ఈ రోజు (తేదీ: 30.08.2018) ఎస్ ఐ సి నందు గౌరవ ప్రిన్సిపల్ సెక్రటరీ (A&C) శ్రీ పార్ధసారధి గారి అధ్యక్షతన ప్రభుత్వము చెపట్టిన రైతు బంధు - రైతు భీమా పథకం పై సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశము లో రైతు భీమా పథకం నందు నమోదు చేసుకొన్న రైతుల సంఖ్య, మరణించిన రైతుల ధ్రువీకరణ, క్లైయిమ్ ల సంఖ్య, ఎల్ ఐ సి వారు క్లైయిమ్ సెటిల్మెంట్ ల పై సమీక్షా జరిపారు.

ఈ రోజు వరకు రైతు భీమా పోర్టల్ నందు 542 మంది రైతుల మరణాలు జరిగినట్లు తెలిపారు. ధ్రువీకరించిన మరణాల లో 464 మంది రైతుల డేటా ను క్లైయిమ్ కొరకు ఎల్ ఐ సి వారికి సమర్పించగా 361 రైతు కుటుంబ నామినీలకు 5 లక్షల పరిహారము చొప్పున వారి బ్యాంకు ఖాతా లో జమ చేసారు. క్లైయిమ్ లను త్వరితగతిన సెటిల్మెంట్ చేసినందున రైతు భీమా లో నమోదు చేసుకొని రైతులు, కొత్తగా పట్టాదారు పాస్ బుక్కులు పొందిన రైతులు 14 ఆగష్టు 2018 తర్వాత స్వచ్ఛందంగా ఒక లక్ష మంది రైతులు రైతు భీమా పథకంలో నమోదు చేసుకొన్నట్లు తెలిపారు. రైతు భీమా పథకం లో క్లైయిమ్ లను పొందిన రైతు కుటుంబాలలో ఎక్కువ మంది చిన్న సన్నకారు రైతులు ఎక్కువమంది ఉన్నట్లు గుర్తించారు. క్లైయిమ్ పొందిన రైతు కుటుంబములలో అర్ధ ఎకరం కన్నా తక్కువ వున్నా 142 రైతు కుటుంబాలకు రైతు భీమా పథకం ద్వారా ఆర్ధిక సహాయము అందించినట్లు తెలిపారు. క్లైయిమ్ పొందిన రైతు కుటుంబ సభ్యులు ఏ ఆర్ధిక సహాయాన్ని సద్వినియోగము చేసుకొని పొదుపుగా వాడుకుంటూ, రాబోవు భవిష్యత్తుకు నెలసరి ఆదాయము వచ్చే విధంగా వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. రైతు భీమా పథకం నందు క్లైయిమ్ సెటిల్మెంట్ జరిగిన వెంటనే ఇచ్చే మంజూరి పత్రాన్నిఎస్ ఐ సి వారి సహకారము తో సాఫ్ట్ వేర్ నందు ఆ పత్రాన్ని రూపకల్పన చేసినారు. దానిని సదరు జిల్లా వ్యవసాయ అధికారి నామిని కి, కుటుంబ సభ్యుల కు సత్వరంగా అంద చేయాలనీ ఆదేశాలు జారీ చేశారు. సత్వర క్లైయిమ్ ల కొరకు ఆ గ్రామము లో కాకా వేరే చోట మరణించిన రైతుల సమాచారాన్ని గ్రామము లోని కుటుంబ సభ్యుల ద్వారా లేక దగ్గర బంధువుల ద్వారా సదరు విస్తీరణ అధికారుల కు తెలియచేయాలని సూచించారు, ఈ సమాచార సేకరణ లో ఆ గ్రామా రైతు సమన్వయ సమితి సభ్యుల ప్రముఖ పాత్ర వహించి, సహాయము చేయాలనీ కోరారు. క్షేత్ర స్థాయిలో భీమా క్లైయింల కొరకు సమాచార సేకరణ, మరణ ధ్రువీకరణ పత్రాలజారీల వలన ఏడు రోజుల లోపు సమాచారం అందించలేని క్లైయింల ను సాఫ్ట్ వేర్ సహకారము తో సదరు జిల్లా లో కలక్టరు లకు, జిల్లా వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ విస్తిరణ అధికారులకు ఆలస్య సమాచారాన్ని మెసేజ్ అలెర్ట్ ద్వారా పంపాలని ఎస్ ఐ సి వారిని కోరారు.

ఈ కార్యక్రమము లో ఎస్ ఐ సి టెక్నికల్ డైరెక్టర్ శ్రీ సురేష్ కుమార్ గారు, ఎస్ ఐ సి అధికారులు, వ్యవసాయ శాఖ కమిషనరేట్ కార్యాలయము లోని డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి శైలజ, అసిస్టెంట్ డైరెక్టర్లు, మరియు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు